వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 21 జూన్ 2023

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంఈవో పిల్లి నాగరాజ

బద్వేలు అర్బన్, జూన్ 20 ప్రభాతవార్త :

బద్వేలు మండల పరిధిలోని చెన్నంపల్లె ఎంపీపీ పాఠశాలలో మంగళవారం ఎంఈ వో-1 పిల్లి నాగరాజ, ఎం ఈవో-2 ప్రమీల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సం దర్భంగా ఎంఈవో పిల్లి నాగరాజ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని, మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజ నం అందించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు నాణ్య మైన విద్యా బోధనలు అందించాలని, విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి కొరత ఏమైనా ఉంటే తెలియజేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రపాణి, సి.రమణారెడ్డి, కె.శారదా దేవితో పాటు పలువురు పాల్గొన్నారు.

రౌడీషీటర్లు చట్టాన్ని ఉల్లంగిస్తే కఠిన చర్యలు : డిఎస్‌పి కేశప్ప

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న డిఎస్‌పి

మదనపల్లెక్రైం, జూన్ 20 ప్రభాతవార్త :

మదనపల్లె సబ్‌డివిజన్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి గంగాధర్ ఆదేశాల మేరకు మదనపనల్లెలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ డిఎస్‌పి కేశప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రతి రౌడీషీటర్‌పై నిఘా ఉంచామని ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి సెటిల్‌మెంట్లు, దందాలకు పాల్పడితే వారిపై పీడి చట్టాన్ని ప్రయోగిస్తామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా నుంచి బహిష్కరణ కూడా జరుగుతుందన్నారు. అంతేకాకుండా మీ ప్రవర్తన ఎస్ఐల నుంచి ప్రవర్తనపై నివేధికలు తెప్పించుకొని సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీషీట్‌ను తొలిగించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ వరకు సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీషీటర్ల పేర్లు నుంచి తొలగిస్తామని తెలిపారు. రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణమాట్లాడుతూ మీ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలంటే సత్ప్రవర్తన మీకు ముఖ్యమన్నారు. ఈ సమావేశంలో తాలూకా సిఐ సత్యనారాయణ, రూరల్ సిఐ శివాంజనేయులు, సబ్‌డివిజన్‌లోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీ ట్రాప్‌లో ఎర్రగుంట్ల సీఐ మంజునాథరెడ్డి

- ఓ లారీ ఓనర్‌ను వేధిస్తూ లంచం డిమాండ్..
- సీఐకి లంచం ఇస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన పాత్రికేయుడు
- ఇరువురిని అదుపులోకి తీసుకొని విచారించిన తిరుపతి ఏసీబీ ఆపై అరెస్టు
ఫోన్ డేటా ఆధారంగా సీఐ ను అరెస్టు చేసిన ఏసీబీ

కడప క్రైం, జూన్ 20, ప్రభాతవార్త:

అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) అధికారులు ఝూలు విధిలించారు. లంచం డిమాండ్ చేస్తూ మధ్యవర్థిద్వారా లంచం తీసుకుంటున్న కడప జిల్లా ఎర్రగుంట్ల సీఐ మంజునాథరెడ్డిని మంగళవారం ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఇతనికి లంచం ఇచ్చే విషయంలో మధ్యవర్తిగా కొనసాగిన పాత్రికేయుడును కూడా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుకున్నారు. ఈ అవినీతి సీఐ మంజునాథరెడ్డి అరెస్టుకు సంబంధించి తిరుపతి ఏసీబీ అదనపు ఎస్పీ దేవప్రసాద్ అందించిన వివరాల మేరకు.. ఎర్రగుంట్లకు చెందిన గరీష గంగాధర్‌రెడ్డి 2018లో ఓ లారీని కొనుగోలు చేసి దాని ద్వారా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గరీష గంగాధర్‌రెడ్డి ఎర్రగుంట్ల గనుల్లో ఉన్న నాపరాయి పౌడర్‌ను ప్రొద్దుటూరు తదితర ప్రాంతాల్లోని ఇటుక బట్టీ వ్యాపారస్థులకు సరఫరా చేస్తూ వ్యాపారం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో సీఐ మంజునాథరెడ్డి నాపరాయి పౌడర్‌ను సరఫరా అక్రమమని లారీని అదుపులోకి తీసుకోవడంతో పాటు ఓనర్ గంగాదర్‌రెడ్డిపై కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు గురిచేసేవాడు. ఈ నేపథ్యంలో నెలకు గతంలో రూ.15వేలు లంచం ఇచ్చేందుకు గంగాదర్‌రెడ్డి అంగీకరించి ప్రతి నెలా ఇచ్చేవాడు. అయితే సీఐ మంజునాథరెడ్డి నెల నెలా రూ.15వేలు సరిపోదని లోడుకు రూ.3300 చెల్లించాలని అదీ లేనిపక్షంలో రూ.1000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో గంగాధర్‌రెడ్డి అంత డబ్బు ఇవ్వలేనని తన లారీని ఇంటి వద్దనే ఉంచుకున్నాడు. అయితే స్థానికంగా ఉన్న ఓ పాత్రికేయుడు లారీ ఓనరుకు, సీఐల మధ్య నెల మామూళ్ల విషయంలో రాజీ కుదుర్చి నెలకు రూ.18వేలు ఇచ్చేలా ఇరువురిని ఒప్పించాడు. ఈ క్రమంలో గంగాధర్‌రెడ్డి ఈనెల 10వ తేదీ పాత్రికేయుడు ద్వారా రూ.18వేలు వారిద్దరి మధ్య జరిగిన ఒప్పందం మేరకు సీఐ తీసుకున్నాడు. అయితే ఇంకా రూ.8600 ఇవ్వాలని గంగాదర్‌రెడ్డిపై సీఐ ఒత్తిడి చేయడంతో పాటు లారీని ఆపి కేసులు పెడతామని బెదిరించడంతో ఆయన కడప ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు తిరుపతి ఏసీబీ అదనపు ఎస్పీ దేవప్రసాద్ తన సిబ్బందిని ఆదేశించి మధ్యవర్తి ద్వారా రూ.8600 నగదు తీసుకుంటుండగా వారిని పట్టుకున్నారు. సీఐ మంజునాథరెడ్డి, పాత్రికేయుడును అదుపులోకి తీసుకొని విచారించి వారిరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ దేవప్రసాద్ తెలిపారు. గత కొంత కాలంగా జిల్లాలో పోలీసు శాఖతో పాటు పలు శాఖల్లో ఈ అవినీతి అక్రమాలు జోరుగా సాగుతున్నా ఏసీబీ స్తబ్దుగా ఉంటోంది. అయితే గరిష గంగాధర్‌రెడ్డి ఫిర్యాదుతో తమ ఉనికి కోసం ఒక్కసారిగా ఏసీబీ పోలీసుశాఖపైనే దాడి చేసి సీఐని అరెస్టు చేయడం పట్ల జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. దీంతో అవినీతి అధికారుల గుండెల్లో దడ పుట్టడంతో పాటు ఒక్కసారిగా లంచం తీసుకుంటున్న అధికారులు ఉలిక్కిపడ్డారు.

భగ్గుమంటున్న కూరగాయాల ధరలు

ఆకాశంలో నిత్యవసర వస్తువుల ధరలు
కుటుంబ పోషణ భారంగా పేద మధ్యతరగతి ప్రజలు

రాయచోటి, జూన్ 20 ప్రభాతవార్త :

రాష్ట్రంలో మండుతున్న ఎండలకు తోడు కూరగాయల ధరలు భగ్గు మంటున్నాయి. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని ఉంటాయి దిగుబడి తగ్గిపోవడంతో కూరగాయలు ధరలకు రెక్కలు వచ్చాయి మార్కెట్లో ఎన్నడూ లేని విధంగా పాలకూర కిలో వంద పలుకుతుంది కిలో బ్రాయిలర్ చికెన్ రూ. 320లకు చేరింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు రైతులు ధాన్యం వైపు మొగ్గుచూపుతుండడంతో కూరగాయల ధరలు తగ్గకపోగా జూలై నాటికి మరింత వేరుగా అవకాశం ఉంది మరోవైపు ఇదే నెలలో పాఠశాలలు కళా శాలలో ప్రారంభమయ్యాయి. పిల్లలు ఫీజుల నుంచి పుస్తకాలు స్కూల్ డ్రెస్సు లు కొనుగోలు బస్సు ఫీజుల మోత భారంగా ఉంటుంది పేద మధ్యతరగతి వారికి నెలవారి బడ్జెట్ మించి ఖర్చులు పెరిగాయి. గత నెలలో కూరగాయలు నిత్యవసర వస్తువులు కొనుగోలు కంటే రూ. 1500 నుంచి 2500లు భారం ఒక్కొక్క కుటుంబంపై అధికంగా పడుతుండడం వలన పేద మధ్య తరగతి ప్రజల ఆందోళన చెందుతున్నారు మండుతున్న ఎండలకు తోడు కూరగా యల ధరలు బగ్గుమంటున్నయ్ టమాటా నుంచి ఆకుకూరల ధరలు ఘాట్ ఎక్కాయి గత వారం రోజులుగా పాలకూర దారులు పెరిగాయి గత సంవ త్సరం ఇదే టమాటా ధర రైతు బజార్లో 20 రూపాయలు ఉండగా రోజు కిలో 60 రూపాయలు ఉంది ఎన్నడూ లేని విధంగా క్యాబేజీలో 50 రూపాయలు పలుకుతుంది ఉల్లిగడ్డ నిన్నటి వరకు 20 నుంచి 25 రూపాయలు ఉండగా రెండు రోజులుగా రెట్టింపునాకు చేరింది. కాలీఫ్లవర్ కూడా 50 రూపాయల కిలో పలుకుతుంది. కాకరకాయ 70 రూపాయలు బీరకాయ 100 వంకాయ 60 దొండకాయ 50 క్యాప్సికం 120 రూపాయలు కిలో ఉంది గత సంవత్సరం కొత్తిమీర కిలో 125 రూపాయలు ఉండగా నేడు 200 రూపా యలకు కిలో ధర పలుకుతుంది. తోటకూర 36 రూపాయలు ఉండగా నేను 50 రూపాయలు పలుకుతుంది రైతు బజార్లలో ఈ రేటు ఉండగా రోడ్ల పైన అమ్ముకునే వర్తకులు కిలో ఒక అదనంగా మరో 10 నుంచి 15 రూపాయలు జోడించి అమ్మకాలు సాగిస్తున్నారు, జూన్ మొదటి వారంలో పచ్చిమిర్చి ధర కిలోకి 62 గా నేడే 80 రూపాయలుగా చేరుకుంది ప్రస్తుతం వాతావరణ పరి స్థితులు రైతులు ధాన్యం వైపు మొగ్గు చూపుసుండడంతో ఉండడంతో కూర గాయల ధరలు తగ్గకపోగా జులై నాటికి మరింత పెరిగే అవకాశం లేక పోలేదు.

పెరిగిన చికెన్ ధర.. కొనలేం తినలేం..

కూరగాయల రేటుతోపాటు చికెన్ ధరలు పెరిగాయి ఏప్రిల్ లో 120 నుంచి 130 రూపాయలుగా అమ్మగా మే నెలలో 190 నుంచి 200 రూపాయలకు కిలో చేరుకోగా జూన్ రెండో వారం నుంచి 300 రూపాయలు నుంచి 320 రూపా యలకు కిలో అమ్ముతున్నారు. కూరగా యల ధరలు పెరగడం మటన్ ధరలో కూడా సంవత్సర కాలంలో మార్పు రాలేదు. పొట్టేలు మటన్ కిలోకి 750 రూపాయలు చొప్పున అమ్ముతున్నారు కోడిగుడ్ల ధరల్లో కూడా మార్పు లేదు.

నిత్యవసర సరుకుల పరిస్థితి అదే..

గత సంవత్సరం ఇదే నెలలో కిలో ఎర్రగడ్డల ధర 100 నుంచి 120 రూపాయలు ఉండగా అల్లం ధర ఘాటెక్కింది. కిలో 240 వరకు వస్తుంది. ఎండుమిర్చి రకాలను బట్టి 300 రూపాయలు నుంచి 400 రూపాయలు కిలో పడుతుంది.శనగపప్పు కందిపప్పు ధరలు పెరగాయి వంట నూనె ధర స్థిరంగా ఉంది స్థిరీకరం స్థిరంగా ఉంది సబ్బులు పేస్టులు చాయి పత్తారెట్లు గత సంవత్సరంతో పోలిస్తే పెరిగాయి. బియ్యం ధరలకు కూడా రెక్కలు వచ్చాయి బియ్యం కు జీఎస్టీ ఉండదని ప్రకటించిన ధరలు తగ్గలేదు.

వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరిపై కేసు నమోదు

పులివెందుల, జూన్ 20, ప్రభాతవార్త :

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిపై పులివెందుల పోలీసుస్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పట్టణంలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం సమీపంలోని జయమ్మ కాలనీలో ఉంటున్న దస్తగిఇ తన నివాసంలో అదే వీధికి చెందిన తన కుమారుడు గూగూడువల్లీని నిర్బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నాడని, కాపాడాలంటూ అతని తల్లి కుళ్లాయమ్మ పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఎస్సై హుసేన్ తన సిబ్బందితో కలిసి దస్తగిరి ఇంట్లో నిర్బంధించిన ఆ బాలుడిని విడిపించారు. పులివెందులలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యసేవలందించారు. ఈ విషయం తెలుసుకున్న బాధితుల బంధువులు, వైకాపా నాయకులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. వైద్యసేవల అనంతరం బాలుడిని స్టేషన్‌కు తీసుకువె ళ్తుండగా పోలీసుల వాహనాన్ని బాధితుడి బంధువులు అడ్డగించి తమకు న్యా యం చేయాలని డిమాండ్ చేశారు.

మోడల్‌టౌన్ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టరు

నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టరు విజయరామరాజు

పులివెందుల రూరల్, జూన్ 20, ప్రభాతవార్త :

పులివెందుల మోడల్‌టౌన్ అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టరు విజయరామరాజు పరిశీలించారు. మంగళవారం పులివెందులలో పర్యటించిన ఆయన మున్సిపల్ సమావేశ భవనం పనులను పట్టణ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, పురపాలిక అధ్యక్షుడు వరప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. నగరవనం, గరండాలు, స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్, నూటెక్ బయోసైన్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, తదితర పనులను కలెక్టరు పరిశీలించారు. పనుల్లో చిన్నచిన్న మార్పులు చేయాల్సిందిగా సూచించారు. అనుకున్న సమయానికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

సుండుపల్లి, జూన్ 20

ప్రభాతవార్త :

మండల పరిధిలోని గుండ్ల పల్లి గ్రామం కొండల తూర్పు లో హత్యకు పాల్పడిన నిందితుడిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు మంగళవారం సాయంత్రం రాయచోటి డిఎస్పి మహబూబ్ బాషా సుండుపల్లె పోలీస్ స్టేషన్‌లో రాయచోటి రూరల్ సీఐ లింగప్ప, ఎస్ఐ రామ కృష్ణా రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డి ఎస్పీ మాట్లాడుతూ కొండల తూర్పు గ్రామానికి చెందిన చిన్నారెడ్డి రమమాం జుల రెడ్డి, అతని భార్య మనోహరి ఈనెల 16 వ తెది తమ పొలం వద్ద వున్న షెడ్డు ముందు నిద్రిస్తుండగా అదే గ్రామానికి చెందిన గుదిటి పవన్ కుమార్ బంగారు, నగదు చోరీలో భాగంగా కొడవలి, కారం పొడి తీసుకుని వెళ్లి వారిపై దాడి చేసి రామాంజుల రెడ్డి గొంతు నరికి, అతని భార్య పై దాడికి యత్నించాం న్నారు. ఈ సంద ర్భంగా ఆమె కేకలు వేయడంతో పవన్ కుమార్ పారిపోయి నట్లు తెలిపారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న రాయచోటి రూరల్ సీఐ లింగప్ప ఆరోజు అర్ధ రాత్రిలోనే సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని. ఇందులో భాగంగా సిఐ లింగప్ప ,ఎస్ఐ రామ కృష్ణా రెడ్డిలు గాలింపు చేపట్టి నిందితుడునీ అరెస్ట్ చేసి అతను హత్యకు విని యోగించిన కొడవలిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు పవన్ కు మార్ విద్యుత్ తీగల, ద్విచక్ర వాహనం, బంగారు నగలు తస్కరణతో పాటు ఆలయాలు, ఇళ్లలో వివిధ చోరీలలో 11కేసులలో నిందితుడుగా ఉన్నాడన్నారు. జల్సాలలో భాగంగా మద్యం తాగడం,పేకాటలతో వ్యసనాలకు బానిసై దొంగ తనాలకు పాల్పడుతున్నాడని డిఎస్పి మహబూబ్ బాషా తెలిపారు. హత్య జరిగిన స్వల్ప సమయంలోనే నిందితుడిని అరెస్ట్ చేసిన సిఐ లింగప్ప,ఎస్ ఐ రామ క్రిష్ణా రెడ్డిలను డి ఎస్ పి అభినందించారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ నర్సయ్య, బి డి నాయక్, కానిస్టేబుల్ ప్రవీణ్ పాల్గొన్నారు.

జన సంక్షేమమే జగనన్న సంకల్పం

రాయచోటి టౌన్, జూన్ 20ప్రభాతవార్త:

జన సంక్షేమమే జగనన్న సంకల్పమని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని 21 సచివాలయ పరిది 28వ వార్డు, 29వ వార్డులలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వంను నిర్వహించారు. భట్టువీధి, శుక్రమియా వీధి, న్యూసీమ హోటల్‌వీధి, ట్రంక్ రోడ్డు, మేధర వీధిలలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి గడప గడప తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. తొలుత బస్టాండ్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ బాష, వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహమాన్, స్థానిక కౌన్సిలర్లు, మెహె జబీన్, అన్నా సలీం, సాదిక్ అలీ, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మున్సిపల్ కమిషణర్ గంగా ప్రసాద్, ఆసీఫ్ అలీఖాన్, కొలిమి చాన్ బాషా, ఫయాజ్ అహమ్మద్, షిరిడీ సాయి మనోజ్‌రెడ్డి, కొత్తపల్లె ఇంతియాజ్, నాదర్ బేగ్, జావీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలకు చుక్కలు చూపిస్తున్న ఆటోలు

నడి రోడ్లపైనే ఆటోల హంగామా - ఒక్కరికి కూడా లైసెన్స్ లేని దుస్థితి
వాహనాలు తనిఖీ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం
ట్రాఫిక్‌కు అడ్డంకిగా మారిన ఆటోలు - చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు

నడి రోడ్డుపైన ఆటోలు. సందుల్లోను ఆటోల హంగామా.

బద్వేలు, జూన్ 20 ప్రభాతవార్త :

పట్టణం రోజు రోజుకూ విస్తరిస్తున్న నేపథ్యంలో వాహనాల సంఖ్య పెరిగిపోతుంటే, వీటికి తోడు ఆటోలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. ఎక్కడ చూసినా ఆటోలు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడమే కాకుండా నడిరోడ్డుపైన ఆటోలు పెట్టడం ఆనవాయితీగా మారింది. పోలీసు అధికారులు వస్తున్నారంటే పక్కన పెట్టడం, వెంటనే మళ్ళీ రోడ్డుపైకి తేవడం పరిపాటిగా మారింది. వాహనదారులకు, ప్రజలకు ఆటోలు చుక్కలు చూపిస్తున్నాయి. రోడ్డు మీదికి ప్రజలు రావాలంటేనే భయపడే పరిస్థితి. వేగంగా ఆటోలు రావడం, ఒక్కసారిగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ఆటో డ్రైవర్లు వెకిలి చేష్టలు చేస్తున్నారు. దీని వలన చిన్న పిల్లలు, వృద్ధులు రోడ్డుపైకి రావాలంటేనే భయపడుతున్నారు. ఇదిలా ఉంటే ఆటో డ్రైవర్లు ముందు భాగం డ్రైవర్ సీటులో పక్కనే మరొ ఇద్దరిని కూర్చోబెట్టుకోవడం, డిజే పాటలతో హంగామా చేస్తూ ఆటోలు నడుపుతున్నారు తప్ప ఒక పద్ధతి ప్రకారం ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలు నడపడం లేదు. ఇదిలా ఉంటే మైదుకూరు రోడ్‌లో ఉన్న కళాశాలల వద్ద ఆటో డ్రైవర్లు హంగామా చేస్తున్నారు. కాలేజీ వదిలిన సమయంలో విద్యార్థులు వస్తుంటే హంగామా చేస్తూ డిజేలతో వేగంగా వస్తూ ఇతర ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆటోల వల్ల ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో ప్రజలు చెప్పలేక పోతున్నారు గానీ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నా వారి హంగామా అంతా ఇంతా కాదు. సందుల్లోను ఆటో వాళ్ళ హంగామా అంతా ఇంతా కాదు. మెయిన్ రోడ్లలో కాకుండా సందుల్లో కూడా ఇతర వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నారు. వీరిపై ఎవరూ ఆంక్షలు విధించకపోవడంతో వారు ఆడిందే ఆట, పాడిందే పాటగా మారింది. పోలీసులు కూడా చూసీ చూడనట్లుగా వ్యవహరించడం వల్ల వారి ఆగడాలకు అడ్డే లేకుండా పోతోంది. ముఖ్యంగా నడి రోడ్డుపైన వాహనాలు పెట్టడంతో ఇతర వాహనాలకు ఇబ్బందికరంగా మారింది. దీని వలన అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు.

ఫిట్‌నెస్, లైసెన్స్ లేని ఆటోలు వందల్లో :

ఆటో డ్రైవర్లకు లైసెన్స్‌లు ఉండవు, ఆటోలకు ఫిట్‌నెస్‌లు ఉండవు. కానీ రోడ్డుపైన ఆటోలు నడుపుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. తనిఖీ చేయవలసిన మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పట్టించుకోకపోవడం వలన ఎంతో మందిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆటోలు తనిఖీలు చేస్తే వందల మంది ఆటో డ్రైవర్లకు లైసెన్స్‌లు ఉండవు. ఏమీ తెలియని వ్యక్తులు కూడా ఆటోలు తీసుకొని రోడ్డుపైకి రావడం, రోడ్డుపైన వాహనాలకు అడ్డంగా మారుతున్నారు తప్ప వారిలో ఎలాంటి మార్పు కనపడడం లేదు. ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ లేకుంటే సహించని పోలీసులు అపరాద రుసుము వేయడంలో ముందుంటారు, కానీ ఆటో డ్రైవర్లకు ఎంత మందికి లైసెన్స్‌లు ఉన్నాయి, వీటిపైన పోలీసులు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అధికారులు కూడా ఏమైనా ప్రమాదాలు జరిగినపుడు స్పందిస్తారు తప్ప, ముందుగా ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తుంటారు.

ఆయిల్‌మిల్‌కు సంబంధించిన 65 ఎకరాలు వెలికి తీయండి..!

- రైతులిచ్చిన భూములు వారికే చెందాలి - ఇది ఆరంభం మాత్రమే
- ప్రభుత్వ భూములు రెవెన్యూ అధికారులు కంటికి రెప్పలా కాపాడాలి
తెదేపా పోరాటం ఆగదు -విలేకరుల సమావేశంలో జాతీయ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి

పీలేరు, జూన్20 ప్రభాతవార్తః

పట్టణ శివారులోని నూనెవిత్తుల కర్మాగారం భూమి ఆక్రమణకు గురైందని స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ స్పందించి అక్రమ నిర్మాణాలు ఆపేయండి అంటూ తహశీల్దారు ధనుంజయ కు ఆదేశించడం కేవలం కంటితడుపు చర్య మాత్రమేనని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ పీలేరు పట్టణ శివారు భూకబ్జాలపై ఏసీ సోమవారం అక్రమ నిర్మాణాలు ఆపాలని సోమవారం అధికారులను సూచించడంపై కిశోర్‌కుమార్‌రెడ్డి స్పందించారు. గతంలో కూడా పట్టణ శివారు ప్రాంతంలో అధికారపార్టీ నాయకులు కబ్జాలకు పాల్పడుతుంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్ లోకాయుక్త ఫిర్యాదు చేశారని అప్పటి కలెక్టర్ రెవెన్యూశాఖ అధికారులను కమిటీలు వేసి భూ సర్వేచేసి భూ ఆక్రమణ జరిగింది నిజమేనని వాస్తవాల్ని వెలికితీశారు. ఆక్రమణలకు గురైన భూముల్లో సర్వే నెంబర్లు కనపరిచి హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. పీలేరుకు చెందిన రైతులు ప్రభుత్వానికి 65 ఎకరాలు భూమిని ఉచితంగా ఇచ్చారని ఎవరైతే భూమి ఇచ్చారో ఆభూమి వారికే చెందాలని లేదంటే ఇది మాప్రధానమైన డిమాండు అన్నారు. ఇంతటితో మా పోరాటం ఆగదని కేవలం ఆరంభం మాత్రమేనన్నారు. పరిసరాల్లో జరుగుతున్న భూ ఆక్రమాలపై తెదేపా పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఇవన్నీ ప్రజల్లోకి తీసుకుపోతామన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెదేపా పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

నేడు వైయస్సార్ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక

ఎంఈఓ పద్మలత

మైదుకూరు జూన్ 20, ప్రభాతవార్త

నేడు డా.వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్ లో 4, 5 తరగతులకు ప్రవేశం కొరకు మండల్ మండల స్థాయిలో ఎంపిక జరుగునని మండల విద్యా శాఖాధికారి పద్మలత తెలిపారు. కావున మండలంలోని అన్ని యాజ మాన్య పాఠశాలలకు సంబంధించిన పిల్లలు స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశము కొరకు నేటి ఉదయం 09.00 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్ మైదుకూరు లోని మైదానమునకు రావలెనని. ప్రవేశం కొరకు వచ్చువారు ఈ క్రింది అర్హత పత్రాలు తీసుకొని రావలెనని కోరారు.

1. ఆధార్ కార్డు, 2.స్టడీ సర్టిఫికేట్
3. బర్త్ సర్టిఫికెట్,4. రెండు ఫోటోలు

విద్యార్థి యొక్క స్కూల్ పేరు, స్కూల్ యొక్క డైస్కోడ్, పిల్లవాడి చైల్డ్ ఇడి వివరాలతో నేడు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల మైదుకూరు నందు హాజరు కావలెనన్నారు. 4 వ తరగతిలో ప్రవేశం కొరకు వయస్సు 08-09 సం. లోపు ఉండాలని అలాగే 01.08.2014 నుండి 31.07.2015 సం. మధ్య జన్మించిన వారై ఉండాలి.

5 వ తరగతిలో ప్రవేశం కొరకు వయస్సు 09-10 సం"ఉండాలని అలాగే 01.08.2013 నుండి 31.07.2014 సం. మధ్య జన్మించి ఉండవలెనని అన్నారు.1.ఎత్తు,2. బరువు, 3.30 మీటర్లు ఫ్లైయింగ్ స్టార్ట్,
4.స్టాండింగ్ బోర్డు జంప్.
5.800 మీటర్స్ రన్నింగ్,
6.6 10 మీటర్ సఫలి రన్,
7.మెడిసిన్ బాల్ ఫుట్ లో పాల్గొనవలసినదిగా ఉంటుందన్నారు.

జగనన్న సురక్షను విజయవంతం చేయండి : ఎంపిడివో

పెద్దమండ్యం జూన్ 20 ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో శ్రీధర్ అన్నారు. మంగళ వారం మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, ఎంపి టీసీలు, సర్పంచులు, గృహసారధులు ప్రతిఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాల గురించివివరించాలి,పథకాలు అందుతున్నాయ, అందలేద,ఎందుకు అందలేదు, విచారించి చర్యలు తీసుకోవలని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల23నుండి అన్ని గ్రామ సంచాయితీలలో ప్రతిఇంటికి తిరుగుతూ జగనన్న సురక్షా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని వివరించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ జనార్దన, కార్యదర్శులు, ఎంపిటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

రెండవ మండల విద్యాశాఖాధికారికి సన్మానం

పెద్దమండ్యం జూన్ 20 ప్రభాతవార్త

పెద్దమండ్యం రెండవ మండల విద్యాశాఖాధికారిగా వెలిగల్లు హెచ్ఎం గాజుల రామక్రిష్ణ ను సోమవారం ప్రభుత్వం నియమించింది. దీంతో మండల విద్యా శాఖాధికారి మనోహర్, తోటి ఉపాధ్యాయులు కలసి ఎమ్మార్సీలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణా మాట్లాడుతూ విద్యార్థులకు అవ గాహనతో కూడిన విద్యతోపాటు, సమస్యలను పరిష్కరించి ఉత్తీర్ణతా శాతం పెంచుతామని అన్నారు. ప్రతివిద్యార్థి ప్రయోజకుడిని చేయడమే మాలక్ష్యం అన్నారు. కార్యక్రమంలో తోటిఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను అవమానించడం రాజ్యాంగ ఉల్లంఘన

టిడిపి పార్లమెంటు అధికారి ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, జూన్ 20 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం చీకలబైలు ఘటనకు ప్రభుత్వ అధికారు లదే బాధ్యత వహించాలని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రాజంపేట పార్లమెంటు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకకాలంలో గ్రామ సచివాలయాలు, ఆర్‌బికే భవనాలు స్థానిక ఎమ్మెల్యే నవాజ్‌బాషా ప్రారంభించారని అయితే ఈ ప్రారంభోత్సవ శిలాఫలకంలో చీకలబైలు సర్పంచ్ మండ్యం ప్రభాకర్ పేరు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సర్పంచ్‌ను అవమానించేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు దుయ్యపట్టారు. సర్పంచ్‌ను అవమానపరిస్తే రాజ్యాంగ ఉల్లం ఘన కిందకు వస్తుందని గుర్తు చేశారు. గ్రామ సర్పంచ్ ప్రథమ పౌరుడన్న విషయం ఎమ్మెల్యేకు అవగాహన లేకపోవడం శోభనీయంగా ఉందన్నారు. పంచాయతీలలో సర్పంచ్‌లకు, నగర పంచాయితీ లలో ఛైర్‌పర్సన్‌లకు సర్వాధికారాలు ఆపా దించారన్నారు. కేవలం టిడిపికి చెందిన సర్పంచ్ కావంతో ఆక్కసుతో ఆహ్వానించలేకపోయారన్నది అర్థమవుతోం దన్నారు. అనంతరం బిసి నాయకులు సురేంద్ర యాదవ్, గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గానికి చెందిన సర్పంచ్ ప్రభాకర్‌ను సచివాలయ భవనం ప్రారంభోత్సవానికి పిలవక పోవడం నీచరాజకీయంగా పరిగణలోకి తీసుకోవాల్సి వస్తుందన్నారు. నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు, ఇతర పార్టీల నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేట న్నారు. కార్యక్రమంలో గుత్తికొండ త్యాగరాజు, యాదగిరి దొరస్వామినాయుడు, సురేంద్రయాదవ్, మోహన్‌రెడ్డి, విజయమ్మ, బాలుస్వామి, లతీఫ్, ముదిమడుగు రామ్మూర్తి, శ్రీరాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయండి

ఏఐటియుసి పట్టణ సమితి పిలుపు

మదనపల్లె, జూన్ 20 ప్రభాతవార్త :

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలని, సమాన పనికి, సమానవేతనం ఇవ్వాలని కోరుతూ జిల్లాసదస్సును జయప్రదం చేయాలని ఏఐటియుసి పట్టణ కార్యదర్శి దేవ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 78మున్సిపాలిటిలు, 17 కార్పోరేషన్లు, 32 నగర పంచాయతీలలో పనిచేస్తున్న వివిధ విభాగాల్లో కార్మికులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేస్తానని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాదయాత్రలో హామి ఇచ్చారని తెలిపారు. గత 30ఏళ్ళుగా పనిచేస్తున్న మాకు న్యాయం జరగలేదని తెలిపారు. కార్మికులను పర్మనెంట్ చేస్తానని మాట చెప్పి నేడు షరత్తులు విధిస్తున్న ముఖ్యమంత్రికి బుద్ధి చెప్పే కాలం వస్తుందని తెలిపారు. కావున కార్మికులు అందరూ బుధవారం జరిగే ఎస్‌టికు టివిరెడ్డి భవన్ మదనపల్లెలో జరిగే సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సురేష్ కుమార్, ఇంద్రాణి, వరప్రసాద్, గోపాల్, వాసు, వంశీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ

మదనపల్లె, జూన్ 20 ప్రభాతవార్త :

పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బాలాజీ నగర్, పుంగనూరు వాండ్లపల్లె అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఐసిడిఎస్ పీడి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోజూ నిర్వమిస్తున్న ప్రీస్కూల్ యాక్టివిటీస్, పిల్లలచే చేయించారు. స్కూల్ రికార్డులు, హాజరుపట్టిక మెరుగుపరచుకోవాలని కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. మద్యాహ్నభోజనం పరిశీలించారు. గర్భవతుల తల్లిలకు అందరూ మద్యాహ్నం భోజనానికి హాజరు కావాలని సూచించారు, విద్యార్థులు హాజరును మెరుగు పరచుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

ఎస్ఐ చంద్రశేఖర్

రామసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త :

మండలంలోని చెంబకూరు పంచాయితీ లో బసాండు ఆవరణంలో ఎస్ఐ చంద్రశేఖర్ సైబర్ నేరాలపై మంగళవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా మెలిగి, వాటిపై అవగాహన కలిగి ఉండాలని, పోన్‌లకు వచ్చే అపరచితత కాల్స్‌ను నమ్మరాదని, పోన్లకు వచ్చే ఓటిపిలను ఇతరులకు పంపరాదంటూ అవగాహన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని మారక ద్రవ్యాలు, డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముతున్నట్లు తెలిసిందని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెడుతామని హెచ్చరించారు. అక్రమ సారాయి, జూదాలు, అసాంఘీక కార్యక్రమా లు ఎవరైనా చేస్తున్నట్లు తెలిసే మా దృష్టికి తేవాలన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గంగిరెడ్డి, సచివాలయ పోలీసులు రేవతి, కానిస్టేబుల్స్, ప్రజలు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

డిఈఓ పురుషోత్తం

రామసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త :

నాడు-నేడు పనులలో నాణ్యత లోపించినా, పనుల్లో నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. మండలంలోని మంగళ వారం చెంబకూరు హరిజన వాడలో ప్రాథమిక పాఠశాలలో నాడునేడు కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి హేమలత, ఎంఈఓ-2 ఆంజినేయులు, మండల ఇంజనీర్లు శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా గంగజాతర

రామసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని కాప్పల్లె పంచాయితీ నల్లబిన్నెపల్లె గ్రామంలో వైభవంగా గంగజాతర జరిగింది. మంగళవారం గ్రామదేవతలకు మహిళలు ఉపవాసాలతో దీపాలు, బోణాలు పెట్టి మొక్కులు తీర్చుకొన్నారు. తరువాత గ్రామంలో గ్రామదేవతను ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. నల్లచిన్నెపల్లె గ్రామంలో స్థానికులు, భక్తులతో కిటకిటలాడింది. ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు, పచ్చనితోరణాలు అలంకరణలో దర్శనమిచ్చాయి. అమ్మవారికి అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక విద్యార్థులకు ఓ వరం

రామసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకురపల్లె పంచాయి తీ మట్లవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప, ఎంపిటిసిలు పాల్గొ న్నారు. సర్పంచ్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపిటిసి రెడ్డప్ప మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక విద్యార్థులకు ఓవరం లాంటిందంటూ కొనియాడారు. ఇంతక మునుపు ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వంలో చాలా మందికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని పలువురు సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ హేమల, ఎంఈఓ ఆంజినేయులు, హెచ్ఎం బాలసుబ్రమణ్యం, సర్పంచ్ రెడ్డప్ప, ఎంపిటిసి రెడ్డప్ప, ఉపసర్పంచ్ దొరబాబు, మేస్త్రీ హరినాథ్, మునిజార్, బాలాజి, పిఎస్.బాలాజి, సర్దార్‌బాషా, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన డిటిగా శ్రీనివాసులు

రామసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త:

తహశీల్దార్ కార్యాలయంలో మండల టిడిగా మంగళవారం శ్రీనివాసులు నూతన బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో గుర్రంకొండలో పనిచేసేవారు. బదిలీపై రామసముద్రం మండలానికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. రామసముద్రం-1 విఆర్‌గా ప్రదీప్ బాధ్యలు చేపట్టారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సిఐ శివాంజనేయులు

కురబలకోట, జూన్ 20 ప్రభాతవార్త :

విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మదనపల్లె రూరల్ సిఐ శివాంజనేయులు అన్నారు. మంగళవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటిడ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ అనేది కంప్యూటర్ నెట్‌వర్క్, నెట్‌వర్క్ క్రైమం చేసే దాడులని ఆయన తెలిపారు. అక్రమంగా డబ్బు సంపాదనే లక్ష్యంగా సైబర్ నేరగాళ్ళు ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి ఇలాంటి నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముదివేడు ఎస్ఐ మాట్లాడుతూ యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. డ్రగ్స్ నిరోదక చట్టాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు అవగాహనకలిగి మారకద్రవ్యాలను అరికట్టేందుకు యువత సహకరించాలన్నారు. ప్రతి విద్యార్థి దిశాయాప్‌ను కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యువరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బిసిల పట్ల కక్షసాధింపు తగదు

కురబలకోట, జూన్ 20 ప్రభాతవార్త:

రాష్ట్రంలో బిసిలపై రోజు రోజుకు దైర్జన్యాలు, దాడులు అధికమవుతున్నాయని టిడిపి రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన అంగళ్ళులోని టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హాయాంలో బిసిలను అణిచివేసేందుకు తాను దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. చీకలబైలు సర్పంచ్ ప్రోటోకాల్ వివాదంలో దాడికి పాల్పడడంపై ఖండించారు.

ఐదుమంది మైనర్ బాలుర్లపై హత్యాయత్నం కేసు నమోదు

మదనపల్లెక్రైం, జూన్ 20 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణం గౌతమినగర్‌కు చెందిన ఐదుమంది మైనర్‌బాలుళ్లపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు తాలుకా సిఐ సత్యనారాయణ తెలిపారు. సిఐ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం గౌతమీనగర్‌కు చెందిన వెంకటరమణ, అంజలి దంపతుల కుమారుడు ఆదిరాంమూర్తి (17)ని ఈనెల 17వ తేది, ఆదే కాలనీకి చెందిన ప్రవీణ్ బర్తడే పార్టీకి సిటిఎం వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ కొంతమంది స్నేహితులతో కలిసి ఆదిరాంమూర్తిని ఆయుధాలతో అమానుషంగా చితకబాదారు. తీవ్రంగా గాయపడిన ఆదిరాంమూర్తి ఫిర్యాదు మేరకు వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

యువతి ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

మదనపల్లెక్రైం, జూన్ 20 ప్రభాతవార్త :

యువతిని వేదించి, ఆత్మహత్యకు కారణమైన యువకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు రూరల్ సిఐ సత్యనారాయణ తెలిపారు. పట్టణశివారులోని కోళ్లబైలు పంచాయితీ జగన్‌కాలనీకి చెందిన లేట్ చంద్రశేఖర్ కుమార్తె జి.శ్వేత (25) ఏడాదన్నర కాలంగా పట్టణంలోని మోతినగర్‌కు చెందిన సయ్యద్ షామీర్‌ను ప్రేమిస్తోంది. సయ్యద్‌షామీర్, శ్వేతను వివాహం చేసుకుంటానని చెప్పి మోసం చేయటంతో పాటు గత కొంతకాలంగా వేధింపులకు గురి చేయటంతో, అతని వేధింపులు భరించలేక సోమవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో శ్వేత ఆత్మహత్యకు కారణమైన సయ్యద్‌షామీర్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సిఐ మురళీక్రిష్ణ

మదనపల్లెక్రైం, జూన్ 20 ప్రభాతవార్త :

విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తం గా ఉండాలని మదనపల్లె రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీక్రిష్ణారెడ్డి సిద్దార్థ జూనియర్ కళాశాలలో యాంటిడ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ అనేది కంప్యూ టర్ నెట్‌వర్క్, నెట్‌వర్క్ క్రైమం చేసే దాడులని ఆయన తెలిపారు. అక్రమంగా డబ్బు సంపాదనే లక్ష్యంగా సైబర్ నేరగాళ్ళు ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి ఇలాంటి నేరాలపై అవగాహన కలిగి ఉండాల న్నారు. యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. డ్రగ్స్ నిరోదక చట్టాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు అవగాహనకలిగి మారకద్రవ్యాలను అరికట్టేందుకు యువత సహకరించా లన్నారు. ప్రతి విద్యార్థి దిశాయాప్‌ను కలిగి ఉండాలన్నారు. మన దేశానికి నిజమైన సంపద యువతేనని తెలిపారు. ఏదైనా సైబర్ క్రైమ్ మోసానికి గురైతే వెంటనే 1930నెంబర్‌కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ క్రిష్ణారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో మహిళలకు భద్రత కరువు

జనసేన నాయకులు మైఫోర్స్ మహేష్

మదనపల్లెక్రైం, జూన్ 20 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని మూడేళ్ళ వైసిపి ప్రభుత్వ పాలనలో 29వేల మందికి పైగా మహిళలు మిస్సింగ్ కేసులు నమోదై, మహిళలకు భద్రత కరువైనట్లు జనసేన నాయకులు మైఫోర్స్‌మహేష్ ఆరోపించారు. మంగళవారం తన కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ వైసిపి దుర్మార్గపు పాలన నుంచి ప్రజలకువిముక్తి కలిగించడం కోసమే జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహీ యాత్ర ద్వారా పోరాటం చేస్తున్నట్లు వివరించారు. వైసిపి ఎమ్మెల్యేలు గడప గడప కార్యక్రమమంలో ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేదిస్తున్నారని తెలిపారు. పవన్ చేపట్టిన వారా హియాత్రతో వైకాపా నాయకుల్లో దడ పట్టుకొందన్నారు. వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు,నాయకులు పవన్ కళ్యాణ్‌పై ఎదురు దాడికి దిగుతూ విమర్శలు చేస్తుండడంపై సిగ్గుగా ఉందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్‌ను విమర్శించే వారు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని మహిళా నాయకులు మల్లిక హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళలు మల్లిక, సునీత, సందీప్ శ్రీనాద్, రమణ, బాషా, షమి, దేవా, ఆసీఫ్, రేవంత్‌లు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిని అడిషనల్ డిఎంహెచ్ఓ తనిఖీ

మదనపల్లెక్రైం, జూన్ 20 ప్రభాతవార్త :

పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని మంగళశారం అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శైలజ తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా శైలజ మాట్లాడుతూ టిబి యూనిట్‌లో అందుతున్న సేవలపై విచారిం చారు. అక్కడ రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. టిబికేసులను సంబంధిత ఆరోగ్య సిబ్బంది సహకారంతో త్వరితగతిన గుర్తించి చికిత్సలు అందివ్వాలని, ప్రతి ఒక్కరికి హెల్త్ ఐడిలు వెను వెంటనే క్రీయేట్ చేయాలని, డాట్స్ పద్ధతిలో టిబి మందులు రోగులు మింగేలా చూడాలని తెలిపారు. దీంతో పాతు పట్టణంలోని స్కానింగ్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, లైసెన్స్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాయలస్ ప్రభాకర్, సుశీల, వనజకుమారి, తరుణ్, సునిత, జ్ఞానతిలగం పాల్గొన్నారు.

25న మాజీ సైనికుల సంఘం సమావేశం

ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 20, ప్రభాతవార్త

జూన్ 25 తేదీఆదివారం ఉదయం 9 గంటలకు రాజీవ్ సర్కిల్లోని యస్జీవోవోంలో మాజీ సైనికుల సమావేశం జరుగునని సంగం అధ్యక్షుడు నేట్ల బాలవీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సభ్యత్వం ఉన్న వాళ్లు,లేని వాళ్లు అందరూ హజరు కావాలన్నారు . ఈ సమావేశానికి కడప సైనిక సంక్షేమ కార్యాలయము అధికారి కూడా వస్తున్నారని కనుక సభ్యులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియపరచవచ్చన్నారు.

నరాల రామారెడ్డికి ఆత్మీయ అభినందన సత్కారం

ప్రొద్దుటూరుఅర్బన్ జూన్ 20, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు వాకర్స్ అసోసియేషన్ ఉత్తర అమెరికాలో తెలుగు సమితి ఆధ్వర్యంలో ఈనెల 30,జులై 1, 2 తేదీలలో జరుగుతున్న నాటా మహా సభలకు బయలుదేరుతున్న ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన శతవధాని డాక్టర్ నరాల రామారెడ్డి కీ పొద్దుటూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ గౌరవాధ్యక్షులు సాధు గోపాలకృష్ణ అధ్యక్షులు ఏరువ లక్ష్మిరెడ్డి, జనరల్ సెక్రెటరీ రమేష్ కాకర్ల , ట్రెజరర్ డీకే సతీష్, పుట్టపర్తి సాహితీ పీఠం జింకా సుబ్రహ్మణ్యం, డాక్టర్ మూల రామముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

పీలేరు, జూన్ 20 ప్రభాతవార్తః

ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించే ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టీఎల్ వెంకటేష్ పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు వెయ్యి మంది ప్రతినిధులతో గుంటూరులో నాలుగు రోజులు పాటు శిక్షణ తరగతులు జరుగుతాయని దేశంలోని నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపైన చర్యలు జరుగుతాయని సాంస్కృతిక కార్యక్రమాలకు సినీ కళాకారుడైన వందేమాతరం శ్రీనివాస్, వంకన్న, నారాయణ మూర్తి, మాదాల రవి, అశోక్‌తేజ, కళాకారులు హాజరై ఈరాష్ట్రస్థాయి యువజన విద్య, ఈరా ష్ట్రస్తాయి యువజన విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరారు.

ఫోర్ వీలర్ ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

బద్వేలు అర్బన్, జూన్ 20 ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్ స్టేట్ బ్యాంక్ వద్ద మంగళవారం ఉదయం ఒక వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న ఫోర్ వీలర్ ఆటో ఢీకొనడంతో ఆ వ్యక్తి తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, ఆటో డ్రైవర్ వెంటనే గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రైతులకు అందుబాటులో చీని, నిమ్మ మొక్కలు

పీలేరు, జూన్ 20ప్రభాతవార్తః

అన్నమయ్య జిల్లా ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో రైల్వే కోడూరులోని ఉద్యానశాఖ పరి శోదనా స్థానంలో చీని, బాలాజీ నిమ్మ మొక్కలు అభివద్ధి పరిచి రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. మొక్క లను అతి తక్కువ ధరలో బాలాజీ నిమ్మ రూ.25, చీని 65ల ధర నిర్ణయించి రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా వ్యక్తిగతంగా నైనా ఆసక్తిగల రైతులు ఈఅవకాశాన్ని ఉపయోగించు కోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు బోదేషావలి కోరారు. ఆసక్తి గల రైతులు 9052700689, 9493452536లకు సంప్రదించ వచ్చు అన్నారు.

కన్నుల పండుగగా శ్రీసీతారాముల కళ్యాణం

వాల్మీకిపురం, జూన్ 20 ప్రభాతవార్తః

తితిదే ఆధ్వర్యంలోని స్తానిక శ్రీపట్టాభిరామాలయంలో శ్రీరాముడి నక్షత్రం రోజును పురస్కరించుకుని మంగళవారం కన్నుల పండుగగా వేదమంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరైయ్యారు. కళ్యాణోత్సవ ఆర్జిత సేవలో పాల్గొన్న దంపతులకు స్వామివారి వస్త్రాలు, ప్రసాదాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రదాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, బాషికాచార్యులు, టీటీడీ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డగ్స్ అత్యంత ప్రమాదకరం

వాల్మీకిపురం, జూన్ 20 ప్రభాతవార్తః

తాగునీటికి అమృత్ 2.0లో రూ.5.20 కోట్లు

బి.కొత్తకోట, జూన్ 20, ప్రభాతవార్త:

బి.కొత్తకోట నగర పంచాయతీ తాగునీటి సౌకర్యం కోసం అమృత్ 2.ఒ పథకం ద్వారా రూ.5.20 కోట్లు నిధులు మంజూరైనట్లు బి.కొత్తకోట నగర పంచాయతీ మేనేజర్ రమాదేవి తెలిపారు. బి.కొత్తకోట నగర పంచాయతీలో గల కొంత కాలంగా అస్తవ్యస్త పైపులైన్ల ద్వారా పలు వీధులకు తాగునీటి సమస్య ఏర్పడి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ తాగునీటి సమస్య ను నగర పంచాయతీ మేనేజర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ప్రభుత్వం ప్రజల దాహార్తి తీర్చడానికి రూ.5.20 కోట్ల నిధులు మంజూరుతో పాటు మంగళవారం తాగునీటి పనులు నిర్వహణలో భాగంగా వీధుల్లో పైపులైన్లు వేయడానికి ముమ్మరంగా సర్వే కార్యక్రమాలు చేపట్టారు. ఈ తాగునీటి పనులు పూర్తయితే బి.కొత్తకోట నగర పంచాయతీకి శాశ్వత తాగునీటి సమస్య తీరినట్లే అని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జగనన్న సురక్ష పథకంలో కార్యదర్శులే కీలకం

– ఎంపీడీవో శంకరయ్య

బి.కొత్తకోట, జూన్ 20, ప్రభాతవార్త:

బి.కొత్తకోట మండలంలోని కార్య దర్శులు ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని ఎంపీడీవో శంకరయ్య సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న సురక్ష పథకంపై కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. జగనన్న సురక్ష పథకంలో ప్రజలకు అవసరమైన బర్త్ సర్టిఫికెట్, డెత్, ఇన్‌కం, ఫ్యామిలీ, మ్యారేజ్ సర్టిఫికెట్లు, ముటేషన్ లావాదేవీలు, కుటుంబ సభ్యుడి సర్టిఫికెట్, ఆధార్‌కార్డుకు ఫోన్ నెం బరు అనుసంధానం, పంట సాగు హక్కు కార్డులపై గ్రామాలలో ప్రతి ఇంటిని సర్వే చేసి అక్కడికక్కడే సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నారు. గ్రామాల్లో లబ్దిదారులు లేకపోతే మరో మారు సంప్రదించి సర్టిఫికెట్లు మంజూరు వంద శాతం సాధించాలని పిలుపునిచ్చారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఇందుకు సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, వాలం టీర్లు, అధికార యంత్రాంగం సహకారంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

హోటళ్లు రెస్టారెంట్లలో నాణ్యత లోపిస్తే చర్యలు

ప్రొద్దుటూరు జూన్ 20, ప్రభాతవార్త

హోటల్లు రెస్టారెంట్లలో ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. మంగళవారం కడప విజిలెన్స్ ఎండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ షేక్ మాసూం భాష ఆదేశాల మేరకు కడప రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ అధికారులైన పూల రామకృష్ణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఏఈ, వారి సిబ్బంది ప్రొద్దుటూరు డివిజన్ కు చెందిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హరిత, పొద్దుటూరు మున్సిపల్ ఆఫీస్ సానిటరీ ఇన్స్పెక్టర్లు కిరణ్ గోవిందరెడ్డి సంయుక్తంగా బుధవారం ప్రొద్దుటూరు పట్టణంలోని సాగర్ బార్ అండ్ రెస్టారెంట్, ఆంధ్ర కిచెన్, హైదరాబాద్ చెఫ్స్, సిఫ్ ఇన్ రెస్టారెంట్ అండ్ బార్ హోటల్ లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. కిచెన్లో పరిశుభ్రత ఆహార పదార్థాల నాణ్యత పరిమితులను గూర్చి పరిశీలిం చారు. ఈ పరిశీలనలో భాగంగా నాణ్యత ప్రమాణాలు పాటించమని కారణం చేత సాగర్ బార్ అండ్ రెస్టారెంట్ పైన నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నందుకు కిచెన్ను పరిశుభ్రంగా ఉంచనందుకు గాను 50 వేల రూపాయల జరిమానా విధించడమైనది ఆహార పదార్థాలను నమూనాలను సేకరించి పరిశీలన నిమిత్తము స్టేట్ ఫుడ్ లాబరేటరీకి పరీక్ష నిమిత్తము పంపడమైనది పరిశుభ్రత పాటించని కారణంగా ఆంధ్ర కిచెన్ రెస్టారెంట్ పై 25 వేల రూపాయల జరి మాన విధించడమైనది హైదరాబాద్ చెఫ్స్ రెస్టారెంట్ నందు వంట నూనె రియూస్ చేసినందుకు కేసు నమోదు చేయడమైనది నిషేధిత పాలిథిన్ కవర్లను వాడినందుకుగాను 25 వేల రూపాయల జరినామా విధించడమైనది సిఫ్ ఇన్ రెస్టారెంట్ బార్ నందు పరిశుభ్రత పాటించని కారణంగా సదరు రెస్టారెంట్ పై 50 వేల రూపాయలు జరి మానా విధించడమయినది నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఫుడ్ శాంపి లను సేకరించి టెస్టింగ్ నిమిత్తం ల్యాబ్ కు పంపించారు. ఈ సందర్భంగా మాసుం భాష మాట్లాడుతూ ఆహార పదార్థాలు కల్తీ లేని నాణ్యమైన పదార్థాలు అందించాలని, చైనా సాల్టు ఫుడ్ కలర్స్ ఇతర నిషేధిత పదార్థాలు వాడరాదని పార్సిల్ విషయంలో ప్లాస్టిక్ కవర్లు వాడరాదని నాణ్యత ప్రమాణాలు పాటించని సంస్థలపై భారీ ఎత్తున జరిమాన విధించడమే కాకుండా క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసి సదరు వ్యాపార సంస్థలను సీజ్ చేస్తారని తెలిపారు.

బిపిఈడి డిపిఈడీ పరీక్షా ఫలితాల విడుదల

వైవీయూ జూన్ 20, ప్రభాతవార్త

బీపీఈడీ, డీపీఈడీ కళాశాలల విద్యార్థుల మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలి తాలను వైవీయూ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ వెల్లడించారు. కులసచివులు ప్రొఫెసర్ వైపి. వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వరరెడ్డి, వైవియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ్ రెడ్డితో కలిసి ఫలితాలను ప్రొఫెసర్ చింతా సుధాకర్ విశ్లేషిస్తూ బీపీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలకు 72 మంది హాజరుకాగా 72 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలానే డీపీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షకు 31 మంది హాజరుకాక అందరూ పాసయ్యారని వివరించారు. వంద శాతం ఫలితాలు వచ్చిన సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డా. సుమిత్ర పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు కొలూరి నరసింహారెడ్డి గుండెపోటుతో మృతి

ఓబులవారిపల్లె, జూన్ 20, ప్రభాతవార్త:

మంగంపేట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కొలూరి నరసింహారెడ్డి గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన తమ్ముడు మంగంపేట ఉప సర్పంచ్ కొలూరి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఇటీవల అనారోగ్య కారణంగా గుండెపోటతు రావడంతో స్టంట్ వేయించుకొని ఆసుపత్రిలో తరచూ వైద్యుల సలహాల మేరకు మందులు వాడే వారని తెలిపారు. హఠాత్తుగా గుండెపోటతు రావడంతో మృతి చెందడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. అంతేకాకుండా కుటుంబ పెద్ద మృతి చెందడంతో పిల్లలు, కుటుంబ సభ్యులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఓదార్చడం బంధువులు, ఎవరి తరం కాలేదు. ఏది ఏమైనా మంచికి మారుపేరైన ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారని అందరికీ ఆదర్శంగా ఉండే వారని పలువురు బాధ వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా, నాయకులు, గ్రామస్థులు, ఏపీఎండీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన భౌతిక కాయానికి నివాలులు అర్పించారు.

దువ్వూరు మండల ఎంఈవో-2గా సగిలి భాస్కర్

దువ్వూరు, జూన్ 20, ప్రభాతవార్త:

దువ్వూరు మండల ఎంఈవో-2గా సగిలి భాస్కర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఎర్రగుంట్ల మండలం, చిలంకూరు హైస్కూలు నుంచి హెడ్‌మాస్టర్‌గా ఉన్న ఈయన బదిలీపై దువ్వూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పలువురు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

తంబళ్లపల్లె ఎంఈవో-2గా నాగ సుబ్బరాయుడు

తంబళ్లపల్లె, జూన్ 20, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల ద్వితీయ మండల విద్యాశాఖాధికారిగా కన్నెమడుగు ప్రధానోపాధ్యాయులు నాగ సుబ్బరాయుడు ఎంపికైనట్లు ఎంఈవో త్యాగరాజు విలేకరులకు తెలిపారు. మొన్న పదోన్న తిపై చదువుకున్న పాఠశాలలోనే ప్రధా నోపాధ్యాయుడిగా నియమించబడగా నెల గడవకనే సొంత మండలంలోనే ద్వితీ య ఎంఈవోగా ఎంపిక కావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ద్వితీయ ఎంఈవో నాగసుబ్బరాయుడు తెలిపారు. ఆయన ఎంపికపై ఎంపీడీవో ఆనంద్‌కుమార్, మోడల్ స్కూలు ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సీఆర్పీలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

కుష్టు వ్యాధి నివారణకు సమిష్టి కృషి చేయాలి

– మెడికల్ అధికారి నిరంజన్‌కుమార్‌రెడ్డి

తంబళ్లపల్లె, జూన్ 20, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లో కుష్టు వ్యాధి గ్రస్థులను గుర్తించి నివారణకు వైద్య సిబ్బంది సిమిష్టి కృషి చేయాలని కోసు వారిపల్లె పీహెచ్‌సీ మెడికల్ అధికారి నిరంజన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తంబళ్లపల్లె ఆరోగ్య ఉప కేంద్రంలో కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తిం పు, నివారణోపాయాలపై ఆయన అవగాహన కల్పించారు. చర్మంపై స్పర్శలేని రాగి రంగులోని మచ్చలు, చర్మం పొడిగా ఉండడం, కనురెప్పల వెంట్రుకలు రాలడం, అరచేతులు, కాళ్లు స్పర్శ కోల్పోవడం, కాళ్లలో బొబ్బలు రావడం, చేతులు, కాళ్లు వంకర్లు పోవడం, పాదాలు వాపు ఉంటే కుష్టు వ్యాధి ప్రాథమిక లక్షణాలుగా గుర్తించాలన్నారు. వైద్య సిబ్బంది ఈనెల 26 నుంచి జులై 16 వరకు గ్రామాల్లో పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో వెంకటరమణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో భువనేశ్వరి జన్మదిన వేడుకలు

బి.కొత్తకోట, జూన్ 20, ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు మంగళ వారం బి.కొత్తకోట మండల కేంద్రంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి జన్మదిన సందర్భంగా స్థానిక చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వీన్ తాజ్ మాట్లాడుతూ నాటి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ట్రస్ట్ ఛైర్మన్‌గా వేల కుటుంబాలు జీవితాలలో వెలుగులు నింపిన తల్లిగా, మాజీ సీఎం భర్తత చంద్రబాబునాయుడు సహధర్మచారినిగా ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ఆయన విజయానికి సర్వత్రా అండగా నిలిచారని కొనియాడారు. హెరిటేజ్ సంస్థ వ్యాపార సంస్థ కాక పాడి రైతుల పాలిట కల్పవృక్షంగా తీర్చిదిద్దిన ఘనత ఆమెదే అన్నారు. భావితరాల యువ నాయకుడు లోకేష్ ఉన్నతంగా ఎదగడంలో తల్లిగా భువనేశ్వరి పాత్ర అభినందనీయమన్నారు. భువనేశ్వరి ఆయురారోగ్యాలతో కలకాలం మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చావిడి కిట్టన్న, మదార్ సాబ్, నామాలపల్లి శంకర్, కరీముల్లా, సుబ్బమ్మ, ప్రభావతి, రెడ్డమ్మ, శంకర, నాయుడు, మధుసూదన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.కొత్తకోట ఎంఈవో-2గా భీమేశ్వరచారి

బి.కొత్తకోట, జూన్ 20, ప్రభాతవార్త:

కొత్తకోట మండల 2వ విద్యా శాఖాధికారిగా భీమేశ్వరచారి మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖాధికారి రెడ్డిశేఖర్ సీఆర్పీలు, హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, భీమేశ్వరచారిని ఘనంగా సన్మానించి స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమేశ్వరచారి మాట్లాడుతూ బి.కొత్తకోట మండలంలో విద్యాభివృద్ధికి ఎంఈవో రెడ్డిశేఖర్ సహకారంతో కృషి చేసి మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నేడు క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపికలు : ఎంఈఓ

చాపాడు జూన్ 20, ప్రభాతవార్త

చాపాడు. జూన్ 20. ప్రభాతవార్త. స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు క్రీడ పాఠశాల ప్రవేశ ఎంపికలు జరగనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్ తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, యాజమాన్య పాఠశాలల్లో చదివే నాలుగో తరగతి విద్యార్థుల తో పాటు, ఐదవ తరగతి చదువుకునే విద్యార్థులు కూడా ఈ ఎంపికలకు హాజరు కావచ్చు అని తెలిపారు. నాలుగో తరగతి చదివే విద్యార్థులు 2014 ఆగస్టు ఒకటో తేదీ నుండి 2015 జూలై 31 మధ్య జన్మించిన వారై ఉండాలని, ఐదవ తరగతి చదివే విద్యార్థులు 2013 ఆగస్టు ఒకటో తేదీ నుంచి 2014 జూలై 31వ తేదీ మధ్య జన్మించిన వారే ఉండాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష 9 రకాల అంశాలతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రతి పశువుకు బీమా తప్పనిసరి

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు నాయుడు

రామాపురం జూన్ 20, ప్రభాతవార్త

మండలంలోని ప్రతి పాడి రైతు విధిగా తమ పాడి పశువుకు భీమా తప్పనిసరిగా చేయించుకోవాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రోడ్లు భవ నాల శాఖ అతిథిగృహము పడి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమై నది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చిన్న సన్నకారు రైతులు పశుపోషణపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. పాడి పశువులు, గొర్రెలు మేకల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నా రన్నారు. అటువంటి పశువులు, గొర్రెలు మేకల ప్రమాదవశాత్తు మరణిస్తే పశుపోషకులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "వైయస్ ఆర్ పశువుల భీమా" పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలియ జేశారు. ప్రతి ఒక్క పాడి రైతు తప్పనిసరిగా బీమా చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని రైతులు, సుదీరి నాథ్, బెనర్జీ, సహాయ సంచాలకులు, పశువైద్యాధికారుల ప్రవీణ్ కుమార్ రెడ్డి, డా. విష్ణు, కీర్తన, జిం. మహేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టువ్యాధి గుర్తింపు సర్వేపై శిక్షణ కార్యక్రమం

దువ్వూరు, జూన్ 20, ప్రభాతవార్త:

కుష్టువ్యాధి గుర్తింపు సర్వేపై మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని వైద్యాధికారి డా.కె.సమీరా అధ్యక్షతన పీహెచ్‌సీ నందు పీహెచ్‌సీ సిబ్బందికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి జులై 16 వరకు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని ఆశా కార్యకర్త, ఒక మగ వాలంటీర్‌తో కలిసి సర్వే చేయడం జరుగుతుందని, స్పర్శలేని పొడలు, మచ్చలు ఉన్న వారిని, అనుమానాస్పదంగా ఉన్న వారిని పీహెచ్‌సీకి పంపించాలని ఆమె సూచించారు. ఎవరైనా అనుమానం ఉంటే పీహెచ్‌సీని సంప్రదించాలని ఎలాంటి అపోహలు వద్దని ఆరు నెలల నుంచి సంవత్సరం పాటు చికిత్స ఇవ్వడం జరుగు తుందని తద్వారా పూర్తిగా నయం అవుతుందన్నారు. కార్యక్రమంలో చింతకుం ట డాక్టర్లు వికసిత, డా.రోషిణి, సీహెచ్ఓ విజయ కుమారి, ఆరోగ్య విస్తరణాధికా రులు శివరామయ్య, మురళీదర్‌మూర్తి, సూపర్‌వైజర్ మేరీ సువర్ణ, విలేజ్ హెల్త్‌క్లినిక్ సీహెచ్ఓవులు,ఏఎన్ఎంలు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

లక్కిరెడ్డిపల్లె, జూన్ 20, ప్రభాతవార్త:

ఇంటర్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్ విద్యార్థులకు సైబర్ క్రైం ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయపాలన క్రమశిక్షణ తోనే మంచి భవిష్యత్తు ఉంటుందని రహదారి భద్రత నియమాలు హెల్మెట్ వాడకుండా మోటారు వెహికల్ నడపడం నేరమన్నారు. మొబైల్ వాడకం సైబర్ క్రైం పాద్రిటలలెంత్ మెసేజ్‌లకు స్పందించకుండా ఉండాలన్నారు. మత్తు పదా ర్థాలకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. ఈవ్‌టీచింగ్, ర్యాగింగ్‌కు పాల్పడ కూడదన్నారు. క్రమం తప్పకుండా కాలేజీకి వస్తే బాగా చదువు కొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోమటి రెడ్డి శివశంకర్‌రెడ్డి, రాజకుమార్, అధ్యాపకులు శ్రీకళ, నాగయ్య, సుజాత, నిత్య పూజయ్య, సుధాకర్, విజయ్‌కుమారి, విజయ, మురళీ నాయక్, శ్రీని వాసులు, సుందీర్‌కుమార్, పీడీ సోమశేఖర్ నాయక్ పాల్గొన్నారు.

మహిళా సంఘాల ద్వారా ఆర్థిక స్థితిగతులను పెంపొందించుకోవచ్చు

లక్కిరెడ్డిపల్లె, జూన్ 20, ప్రభాతవార్త:

మహిళా సంఘాల ద్వారా ఆర్థిక స్థితిగతులను పెంపొందించుకోవచ్చని ఏపీఎం నిరంజన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో మండల సమైక్య సంఘాలకు విజన్ బిల్డింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సంఘంలో రాకముందు వారి ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయి. సంఘంలో చేరిన తరువాత ఎలా ఉన్నాయి, వారి స్థితిగతులు మెరుగుపరుచుకోవడానికి సమైక్య సంఘాలు ఎంతో దోహదపడతాయన్నారు. సమైక్య సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తూ రుణాలు పొందవచ్చన్నారు. ఐదు సంవత్సరాల లోపు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. సంఘంలో చేరిన ఒక్కొక్క సభ్యురాలు 30వేల నుంచి రూ.5లక్షలు వరకు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవచ్చ న్నారు. ఈ రుణాల ద్వారా చిరు వ్యాపారాలు పాడిపశువులు, ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులు పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల సమైక్య సభ్య రాలు మల్లమ్మ, సీసీలు రెడ్డి బాబు, సుబ్బరాయుడు, రాజన్న, చంద్రమోహన్, బాలగురువయ్య పాల్గొన్నారు.

జాతీయ అంధుల సమాఖ్య జాతీయ కార్యదర్శిగా నాగేశ్వరరావు

కడప వైద్యవిభాగం, జూన్ 20, ప్రభాతవార్త:

జాతీయ అంధుల సమాఖ్య జాతీయ కార్యదర్శిగా నాగేశ్వరరావు గెలుపొందారు. ఈ సందర్భంగా అంధుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రామసుబ్బయ్య మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అంధుల సమాఖ్య జాతీయ కార్యదర్శిగా నాగేశ్వరరావును గెలిపించిన సమాఖ్య సభ్యులు, ఉద్యోగులకు తన వంతు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎఫ్‌బీ ప్యానల్‌లను గెలిపించడం సంతోషకరమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎన్ఎఫ్‌బీ అంధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

స్నేహాలయా నిరాశ్రయులకు పండ్లు పంపిణీ

కడప వైద్యవిభాగం, జూన్ 20, ప్రభాతవార్త:

కడప నగరం ప్రకాష్‌నగర్‌లోని స్నేహాలయ నిరాశ్రయులకు సోమవారం పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించు కొని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లా డుతూ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా నిరాశ్రయులకు పండ్లు పంపిణీ చేసిన రాష్ట్ర కార్యదర్శి చార్లెస్‌ను అభినందించారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పెనుబాల ఓబులేసు, గంగా ధర్, జిల్లా మాజీ సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు గౌసియా, రాష్ట్ర ఎన్ఎస్ యూఏ ఉపాధ్యక్షులు ద్రువకుమార్‌రెడ్డి, కార్మిక సంఘం నాయకులు పుల్లయ్య, ఎన్ఎస్‌సీఐ నాయకులు బాబు, మైనార్టీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రసూల్, కడప పార్లమెంటు సబ్యులు గుండ్లకుంట శ్రీరాములు, కమలాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి పొట్టి పాటి చంద్రశేఖర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మధురెడ్డి, రాష్ట్ర బీసీ నాయకులు శ్రీనివాసులు, బీసీ సెల్ ఛైర్మన్ కుళాయప్ప పాల్గొన్నారు.

పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన చల్లా మధుసూదన్

కడప వైద్యవిభాగం, జూన్ 20, ప్రభాతవార్త:

తెదేపా నాయకులు పుత్తా నరసిం హారెడ్డి కుమారుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పుత్తా ఎస్టేట్‌లో జరిగిన కార్యక్రమంలో చంద్ర బాబు యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చల్లా మధుసూదన్ పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఇటీవల తమిళనాడులోని వేలాంగణి మాత చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్ర బాబు యువసేన నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు, పేద పిల్లలకు అన్నదానం

కడప వైద్యవిభాగం, జూన్ 20, ప్రభాతవార్త:

తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను కడప నగరం బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళ వారం కడప నగరం ఎర్రముక్కపల్లెలోని నిరాశ్రయుల వసతి గృహంలోని పేద పిల్లలు, వృద్ధులతో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, యాటగిరి రాంప్రసాద్‌లు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు, పిల్లలకు అన్నదానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, రాంప్రసాద్‌లు మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి నిరంతరం శ్రమించే వ్యక్తి కొల్లు రవీంద్ర అని కొనియాడారు. కొల్లు జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం సామాజిక కార్యక్రమాలను కడపలో నిర్వహిస్తున్నా మని తెలిపారు. కొల్లు రవీంద్ర భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని యాటగిరి రాంప్రసాద్ కోరుకున్నారు.

ఎగువముట్రవారిపల్లెలో పాముల సయ్యాట..

తంబళ్లపల్లె, జూన్ 20, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లి పంచాయతీ ఎగువముట్ర వారిపల్లెలో నడిబజార్లో రెండు పాములు సయ్యాటతో సందడి చేశాయి. మంగళవారం మధ్యాహ్నం సమీప పొలాల్లో నుంచి వచ్చిన ఈ రెండు పాములు గ్రామం మధ్యలో సయ్యాట గ్రామస్థులతో పాటు సమీప గ్రామాల్లోని ప్రజలకు కనువిందు చేశాయి.

అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా అక్రమ కట్టడాలు

వీరబల్లి జూన్ 20, ప్రభాతవార్త

మండలంలోని సానియాయ గ్రామ పంచాయతీలో రాచపల్లి కు చెందిన గుంటిమడుగు వ

రెండవ ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు

బ్రహ్మంగారి మఠం, జూన్ 20 ప్రభాతవార్త :

మండల పరిధిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి మండల విద్యా శాఖ రెండవ అధికారిగా జి.వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టినట్లు వారు తెలిపారు. మంగళవారం ఎంఈవో కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ ముద్దనూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై బ్రహ్మంగారి మఠానికి ఎంఈవోగా రావడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం, నాణ్యమైన విద్యను అందించడంలో తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ పాఠశాలల పర్యవేక్షణ నిమిత్తం గతంలో ఉన్న ఎంఈవోతో పాటు రెండవ ఎంఈవోగా తనను నియమించడం జరిగిందన్నారు. రెండవ ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పూలమాల వేసి శాలువా కప్పి సత్కరించారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోకు ఏ పార్టీ మేనిఫెస్టో సరిరాదు

వేంపల్లె, జూన్ 20, ప్రభాతవార్త :

వైకాపా, టీడీపీ మేని ఫెస్టోలు కాంగ్రెస్ మేనిఫెస్టోకు ఏ మాత్రం సరిరాదని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా నవరత్నాలు నకిలీ రత్నాలుగా, రంగు రాళ్లుగా, గులకరాళ్లుగా మారాయని ఎద్దేవా చేశారు. టీడీపీ సూపర్ సిక్స్‌లోని అన్ని అంశాలు కలిసినా కాంగ్రెస్ పథకాల్లోని మొదటి పథకానికి సరిరావన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తులసిరెడ్డి తెలిపారు. మీడియా సమావేశంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, నామా వినయ్, శివారెడ్డి, రవి, బద్రి, రాఘవయ్య పాల్గొన్నారు.

నిజాన్ని తెలుసుకుని మాట్లాడాలి

– బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు ఉట్టి శ్రీనివాసులు

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 20ప్రభాతవార్త:

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎ. గఫూర్ బిజెపిపై చేసినటువంటి అసత్య ఆరోపణలను కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ దేశానికి రక్ష బిజెపినే అని తెలిపారు. వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టినటువంటి కుబేరులంతా కాంగ్రెస్ హయాంలోనే ఎగ్గొట్టి దేశం నుంచి విడిచి వెళ్లిపోయారన్నారు. రాజకీయ నాయకులు రాజకీయాన్ని, స్వార్థ ప్రయోజనాలను, రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి నిజాన్ని నిర్భయంగా వాస్తవాలు మాట్లాడి, అభివృద్ధిని ప్రోత్సహిస్తూ దానికి కారుకులైన నాయకులను ప్రశంసించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని అభివృద్ధి శాశ్వతమన్నారు. ఏ రాజకీయ నాయకుడైనా అభివృద్ధి చేసినటువంటి వారిని ప్రోత్సహించవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పల్లెంశెట్టి పండరి, రమణాచారి, వంకదారి జయరాం, బిజెపి మండల మైనార్టీ అధ్యక్షుడు మండల కార్యదర్శి డి.

నారా లోకేష్‌ను కలిసిన గాజుల ఖాదర్‌బాషా

రాయచోటి టౌన్, జూన్ 20ప్రభాతవార్త:

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌బాబును మంగళవారం యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా కలిసి పార్టీ విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి ప్రభుత్వం చేస్తున్న రాజకీయాలు, అక్రమాలు, భూ దందాలు, విద్యుత్ ఛార్జీలో బస్ ఛార్జీలు పెంపు నిత్యవసర ధరల పెరుగుదల వల్ల పేద, మధ్య తరగతి ప్రజల కుటుంబ పోషణ భారంగా తయారవుతుందని ఈ విషయాలపై ప్రజల్లోకి తీసుకెళ్లి చైన్యపరచాలని నారా లోకేష్ బాబు సూచించారు.

ఎంఈవో-2గా బాధ్యతలు చేపట్టిన ఖాదర్ బాష

అట్లూరు, జూన్ 20 ప్రభాతవార్త :

అట్లూరు మండల విద్యా శాఖాధికారి-2 గా ఖాదర్ బాషా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గాలివీడు నుండి బదిలీపై అట్లూరు మండల విద్యా శాఖాధికారిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం, నాణ్యమైన విద్యను అందించడంలో తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ పాఠశాలల పర్యవేక్షణ నిమిత్తం గతంలో ఉన్న ఎంఈవోతో పాటు రెండవ ఎంఈవోగా తనను నియమించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

ప్రతిభ చాటిన బిసి కళాశాల విద్యార్థినులు



నందలూరు, జూన్ 20 ప్రభాతవార్త

నందలూరు జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాల, ఇంటర్మీడియట్ కళాశాల నందు చదివిన తనూజ 1000/984 సాధించిన విద్యార్థిని జగనన్న ఆణిముత్యాల కార్యక్రమానికి ఎంపికైన నేపథ్యంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మౌనిక మాట్లాడుతూ జరిగిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు వచ్చాయని అన్నారు. ఈ కళాశాల రూపురేఖలు మార్చి ఈ పోటీ ప్రపంచంలో ముందుకు తీసుకునిపోయేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారు అన్నారు.

నేడు అంతర్జాతీయ యోగా ర్యాలీ

– అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి

రాయచోటి, జూన్ 20ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవరోజు మంగళవారం నుంచి శుక్రవారం యోగా శిక్షణ తరగతులను అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో వాసవి యోగ శిక్షణ కేంద్రం వ్యవస్థాపకులు శ్రీకృష్ణదేవరాయులు, యోగా మాస్టర్ సుదర్శన్ విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సాయి కళాశాల నుంచి కలెక్టర్ బంగ్లా వరకు బుధవారం ఉదయం 6 గంటలకు యోగా అవగాహన ర్యాలీ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, ఆయుష్ డిపార్ట్‌మెంట్, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, పురప్రముఖులు, ప్రజలు పాల్గొనాలని

ఎంఈఓ2గా బాధ్యతలు చేపట్టిన ప్రబాకర్

ఒంటిమిట్ట జూన్ 20 ప్రభాతవార్త:

మండల రెండవ విద్యా శాఖాదికారిగా డి. ప్రబాకర్ బాధ్యతలు చేపట్టినారు. మంగళవారం ఆయన స్థానిక ఎంఆరీస్ కార్యలయంలో ఆయన బాధ్యతలు చేపట్టినారు. ఈ యన మండలంలోని మంట పంపల్లి పాఠశాలలో ప్రదానోపాధ్యాయులుగా పని చేస్తు ఈ నెలలోనే జరిగిన బదీలీలల్లో పెండ్లిమర్రిమండలంలోని చౌటపల్లి ఉన్నత పాఠశాలకు బదీలీ పై వేళ్ళారు. ప్రస్తుతం ప్రమేషన్లలో బాగంగా మండల రెండవ విద్యాశాఖాదికారిగా నియమింప బడ్డారు.మండల ఉపాద్యాయులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతోసన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్టకు రావడం తన ఆదృష్టమన్నారు.తన బాల్యమిత్రుడు,ఆప్త మిత్రుడైన ఎంఈఒ వెంకటసుబ్బయ్యతో కలిసి పని చేయచం తనకు ఎంతో సంతోషంగావుందన్నారు. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మండలాన్ని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంచేలా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని

విశ్వనాథ్‌రెడ్డి సేవలు అమోఘం : డిఎస్‌పి

రైల్వేకోడూరు రూరల్, జూన్ 20 ప్రభాతవార్త

పోలీసు సేవల్లో సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి సేవలు అమోఘమని రాజంపేట డిఎస్‌పి చైతన్య అన్నారు. మంగళవారం రైల్వేకోడూరు మండలంలోని రాజు కన్వెన్షన్ హాలులో ఎస్.విశ్వనాథ్‌రెడ్డి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి చైతన్య మాట్లాడుతూ పోలీసు సేవల్లో కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి మండలాల్లో విశ్వనాథ్‌రెడ్డి బాధితులకు సేవ చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడంలోను, మట్కా, పేకాట తదితర కార్యక్రమాలను అరికట్టడంలో విశ్వనాథ్‌రెడ్డికి సాటి రారని ఆయన అన్నారు. రాజంపేట సిఐ పుల్లయ్య మాట్లాడుతూ సహతోటి పోలీసు అధికారి విశ్వనాథ్‌రెడ్డి అంటే ప్రజల్లో ఒక చైతన్యమని ఆయన ఉన్నపళంగా బదిలీ కావడం బాధాకరమని, అయితే ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని అన్నారు. వత్తలూరు సాయి కిషోర్‌రెడ్డి, సిడి నాగేంద్రలు మాట్లాడుతూ దాదాపు 2 సంవత్సరాలు సిఐగా పనిచేసిన ఎస్.విశ్వనాథ్‌రెడ్డి అన్ని మండలాల్లో చక్కటి పేరును ఆయన సొంతం చేసుకున్నారని, ఆయన డిఎస్‌పిగా రావాలని మనసారా కోరుకుంటున్నట్లు వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమ అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడంలో విశ్వనాథ్‌రెడ్డి చాణుక్యులాంటివారన్నారు. అనంతరం విశ్వనాథ్‌రెడ్డి దంపతులను గజమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో రాజంపేటకు చెందిన ఎస్ఐ వెంకటేశ్వర్లు, హేమాద్రి, రైల్వేకోడూరు ఎస్ఐలు మోహన్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సన్మాన కార్యక్రమంలో పాస్‌పోర్టు ఎంక్వైరి అధికారులు కోటపాటి విజయభాస్కర్, రంగాల హేమాద్రి, ప్రముఖ వైద్యులు డాక్టర్ భాస్కర్‌రాజు, వెంగల్‌రెడ్డి, రత్నం, ప్రముఖ పాఠశాలల అధినేతలు విక్టరి నరసింహారెడ్డి, ఎం.వి.కుమార్, స్టేట్ మైనార్టీ నాయకులు ముజీబ్, వైఎస్ కరిముల్లా, అన్వర్‌బాషా, ఎస్.సలీంతో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలను తెలియజేశారు.

గడప గడపన ఎమ్మెల్యేకు బ్రహ్మరథం

అట్లూరు, జూన్ 20 ప్రభాతవార్త :

మండలంలోని రెడ్డిపల్లె పంచాయతీ నందు మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డా॥ సుధాకు మహిళలు అధిక సంఖ్యలో ఆమెకు బ్రహ్మరథం పట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన వారికి అందాయా, లేవా అని గడప గడపకు తిరిగి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎవరైనా అర్హులై ఉండి పథకాలు అందని వారు ఉంటే వారికి కూడా అందే విధంగా చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అటవీ శాఖ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, పశు శాఖ గణాంక డైరెక్టర్ మాధవరెడ్డి, ముత్తుకూరు బ్రహ్మానంద రెడ్డి, పోతిరెడ్డి రెడ్డెయ్య మరియు ప్రజలు పాల్గొన్నారు.

నూతన మెనూ విధానంతో పిల్లలకు మేలు

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జాకీర్‌హుస్సేన్

చిట్వేలి, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మెనూ విధానంతో సాంఘిక సమీకృత వసతిగృహాల్లో ఉన్న పిల్లలకు మరింత మేలు జరుగుతుందని అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి డి.జాకీర్‌హుస్సేన్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గతంలో 1250గా ఉన్న మెనూ ఛార్జీస్‌ను 1400 రూపాయలకు ప్రభుత్వం పెంచిందని పేర్కొంటూ నూతన మెనూ విధానాన్ని ఆవిష్కరించారు. బాలుర వసతిగృహంలో పిల్లలకు అందిస్తున్న ప్రత్యేక వసతులపై సంతృప్తిని వ్యక్తపరిచారు. నూతన మెనూ అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతిగృహ అధికారులకు సూచించారు. తదుపరి దాతలు అందించిన వాటర్ స్పేయర్ గన్‌ను ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోడూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాసమూర్తి, స్థానిక సంక్షేమ అధికారులు కిరణ్, తిరుపతి హైమావతి, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మూడు తరాల ప్రజాసారథి పుస్తక ఆవిష్కరణ వేడుకలు

మైదుకూరు, జూన్ 20 ప్రభాతవార్త :

మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి 78వ జన్మదినం సందర్భంగా మంగళవారం మైదుకూరు నంద్యాల రోడ్డు లోని కుశెట్టి కళ్యాణ మండపము నందు డా''తవ్వా వెంకటయ్య రచించిన మూడు తరాల ప్రజాసారథి శెట్టిపల్లి రఘురామిరెడ్డి అను పుస్తకమును ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనను ఆయన సతీమణి ప్రభావతమ్మను శాలువాలతో, గజమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, జిల్లా మేయర్ సురేష్ బాబు, ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, జమ్మలమడుగు శాసనసభ్యులు డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి, బద్వేలు శాసనసభ్యురాలు డాక్టర్ సుధా, రాజంపేట శాసనసభ్యులు మేడ మల్లికార్జున్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జున్ రెడ్డి మరియు రాష్ట్ర వ్యవసాయ మండల సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.అనంతరం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ నిష్కల్మషమైన చిరుదర హర్ష వందనముతో చిన్న పెద్ద అంతరం లేకుండా అందరినీ సమానంగా ఆదరించే సులక్షణ రూపుడు, పెద్దాయన శెట్టిపల్లి రఘురామిరెడ్డి అని అన్నారు. తెలుగుదేశం పాలనలో ఎస్.ఆర్-1, ఎస్. ఆర్-2, బ్రహ్మం సాగర్ల నిర్మాణం పూర్తి చేయించాలన్న కలగానే మిగిలినప్పటికీ, ప్రతిపక్షంలో ఉండగా రైతు బాంధవుడు రాజన్న వాటి నిర్మాణాన్ని పూర్తిగా మైదుకూరు ప్రజలందరి పక్షాన వైయస్సార్ కు ఘనమైన కృతజ్ఞతలు తెలిపి తాను ఓడిన మైదుకూరు ప్రజలను గెలిపించానని సంబరపడిన విశాల హృదయులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి అని కొనియాడారు. రాజకీయంగా రఘురామిరెడ్డికి శత్రువులు అరుదుగా ఉంటారేమో గానీ వ్యక్తిగతంగా ఆయన అజాతశత్రువు అని నాడైనా, నేడైనా ఇలాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన ఉత్తమ రాజకీయ నాయకులలో అరుదైన నాయకుడు మన రఘురామిరెడ్డి అని అన్నారు. అనంతరము కడప ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. సంపన్నుల కుటుంబంలో జన్మించి, వారసత్వంగా రాజకీయ ఆరంగ్రేటం చేసినప్పటికీ శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఏనాడు డాంబికాన్ని ప్రదర్శించలేదని కోటీశ్వరులైన, కూటికి లేని వారైనా అందరూ ఆయన దృష్టిలో ఒకటేనని అందరినీ ఒకేలా గౌరవిస్తారన్నారు. . శెట్టిపల్లి రఘురామిరెడ్డి గారి జీవిత విశేషాలను గురించి జననము నుండి నేటి వరకు ప్రతి విషయాన్ని సమగ్రంగా పరిశోధించి సమాచారాన్ని సేకరించి కుటుంబ నేపథ్యాన్ని పరిచయం చేసి ఛాయాచిత్రాలతో సహా చక్కటి రచనను పుస్తక రూపంలో పొందపరిచిన రచయిత డా, తవ్వ వెంకటయ్యను అభినందించారు. ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ నా వ్యక్తిత్వ జీవితాన్ని పొందుపరిచి మూడు తరాల ప్రజాసారథి శెట్టిపల్లి రఘురామిరెడ్డి అను పుస్తకాన్ని రచించిన డా''తవ్వా వెంకటయ్యకు అభినందనలు తెలిపి సన్మానించారు. సమితి ప్రెసిడెంట్ నుండి ఇప్పటి వరకు నన్ను ఎంతో అభిమానంతో ఆదరించి అభినందించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇక్కడికి వచ్చినటువంటి నాతోటి ఎమ్మెల్యేలకు, ఎంపీ అవినాష్ రెడ్డి, మంత్రి ఆది మూలపు సురేష్ ఇక్కడికి వచ్చిన వారందరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్లు, వైఎస్ఆర్సిపి ప్రముఖ నాయకులు, మైదుకూరు నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

28 నుంచి తాళ్లపాకలో చెన్నకేశవస్వామి, సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

రాజంపేట అర్బన్, జూన్ 20 ప్రభాతవార్త

పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు ఆరాధించిన తాళ్లపాకలో వెలసిన శ్రీ చెన్నకేశవస్వామి, సిద్ధేశ్వరస్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతిరోజు ఉదయం, రాత్రి ప్రత్యేక కార్యక్రమాల్ని టిటిడి ఏర్పాటు చేసింది. స్వామివార్ల కళ్యాణోత్సవం జరిగే రోజుల్లో దంపతులు 300 చెల్లించి పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. కళ్యాణోత్సవం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో లభ్యమవుతాయని, ఆఫ్‌లైన్‌లో కూడా ఆలయ అధికారులను సంప్రదించి తీసుకోవచ్చునని టిటిడి పేర్కొంది. ఈనెల 28న రాత్రి సిద్ధేశ్వరస్వామి ఆలయంలో అంకురార్పణ జరుగుతుంది. చెన్నకేశవస్వామి ఆలయంలో పగలు దీక్ష తిరుమంజనం కార్యక్రమం, రాత్రి అంకురార్పణ జరుగుతుంది.

సిద్ధేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

29న ఉదయం ద్వజారోహణం రాత్రి హంసవాహనం, 30న పల్లకిసేవ, చంద్రప్రభ వాహనం, జూలై 1న పల్లకిసేవ, చిన్నశేష వాహనం, 2న పల్లకిసేవ, సింహవాహనం,3న పల్లకిసేవ, నంది వాహనం 4న సాయంత్రం 6 గంటలకు కళ్యాణోత్సవం, గజవాహనం,5న సాయంత్రం పల్లకి సేవ, 6న సాయంత్రం పార్వేటి ఉత్సవం, 7న వసంతోత్సవం, త్రిశూల స్నానం, ద్వజాఅవరోహణం, 8న స్నపన తిరుమంజనం, రాత్రికి పుష్పయాగం.

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

29న ఉదయం ద్వజారోహణం, రాత్రికి శేషవాహనం, 30న పల్లకిసేవ, హంసవాహనం. జూలై 1న పల్లకిసేవ, సింహవాహనం, 2న పల్లకిసేవ, హనుమంతు వాహనం, 3న మోహిని అవతారం, గరుడ వాహనం, 4న రాత్రి కళ్యాణోత్సవం, గజవాహనం, 5న సాయంత్రం రథోత్సవం, 6న అశ్వవాహనం, 7న చక్రస్నానం, ద్వజాఅవరోహణం, 8న స్నపన తిరుమంజనం, పుష్పయాగం.

ప్రతిరోజు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 7.30 గంటల నుంచి రాత్రి 6 నుంచి 7 గంటల వరకు, చెన్నకేశవస్వామి ఆలయంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల తర్వాత కార్యక్రమాలు జరుగుతాయని టిటిడి పేర్కొంది. ప్రతిరోజు స్వామి గ్రామోత్సవంలో కోలాటం, భజనలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు ఊంజళ్ సేవ, అన్నమాచార్య సంకీర్తనల ఆలాపన, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హరికథ కాలక్షేపం ఉంటుందని టిటిడి అధికారులు పేర్కొన్నారు.

విద్యార్థులు స్నేహభావంతో మెలగాలి

ఎస్ఐ చెన్నకేశవ

నందలూరు, జూన్ 20 ప్రభాతవార్త

విద్యార్థిదశ అనేది జీవితంలో చాలా కీలకమని ఇక్కడ నుండే మీరు తీసుకునే నిర్ణయాలు మీ భవిష్యత్తుమీద ఆధారపడి ఉంటుందని తోటి విద్యార్థులతో స్నేహభావంతో మెలగాలని ఎస్ఐ చెన్నకేశవ తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకుని ఒక గోల్ పెట్టుకుని అది సాధించేవరకు పోరాడాలని ఆయన అన్నారు. అందరు విద్యార్థినులు దిశ యాప్‌ను తమ ఫోన్‌లో ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ యాప్‌ద్వారా విద్యార్థినులకు బయట అజ్ఞాత వ్యక్తుల ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. ఈ యాప్‌లో మీకు రక్షణగా ఉంటుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి, కళాశాలకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రౌఫ్‌బాషా, కానిస్టేబుల్ వర్మ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఇఒకు ఘనసన్మానం

నందలూరు, జూన్ 20 ప్రభాతవార్త

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి కార్యదర్శిగా మండల ఇఒపిఆర్‌డిగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకుని చిట్వేలికి బదిలీపై వెళ్లిన ప్రసాద్‌రావు నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సన్మానసభ మంగళవారం అరవపల్లె షాదీఖాన నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వాటిని పరిష్కరించడంలో సెక్రటరి ప్రసాద్‌రావు కీలకపాత్ర పోషించారని, 2019లో వచ్చిన వరదలకు చెయ్యేరు నదిలో ఉన్న బోర్టు కొట్టుకుని పోగా పంచాయతిలోని ప్రజలకు మంచినీటి కొరత లేకుండా పనులు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సభకు హాజరైన ప్రముఖులు ప్రసాద్‌రావు చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. అనంతరం ప్రసాద్‌రావును అందరు కలిసి దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌రెడ్డి, విఆర్ఒ చంద్రశేఖర్‌రాజు, సర్పంచ్‌లు గీతాల నరసింహారెడ్డి, మోడుపోతుల రాము, మోహన్‌రెడ్డి, అన్నమయ్యజిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్, వైఎస్ఆర్ సిపి యువజన విభాగం కార్యదర్శి నడివీధి సుధాకర్, రమేష్‌రెడ్డి, సచివాలయం కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, వాలంటీర్‌లు, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, జూన్ 20 ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, ఆకు పూజ, సింధూరం, అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా నిహాల్ ఎంటర్‌ప్రైజెస్ సముద్రాల రాజేంద్ర ప్రసాద్, సతీమణి సౌజన్య, ముల్లంగి వెంకటేశ్వర్లు, సతీమణి లీలా కుమారి, జింకా వెంకటయ్య, సతీమణి ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు వెంకట రమణ మరియు పలువురు భక్తులు ప